www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -2 మంగళవారం 1 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

**గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం -సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ**

హైదరాబాద్, ప్రజావినికిడి, ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది.



## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దుచేయండి

- ప్రధానికి రాహుల్ గాంధీ లేఖ
- ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లపై రాహుల్ స్పందన
- సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన
- పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా అనుమతులు ఎలా ఇస్తారని విమర్శలు



**మార్చి 31ప్రజావినికిడి,**

కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల సముద్ర తీరాల్లో (ఆఫ్ షోర్ మైనింగ్) తవ్వకాలకు అనుమతిస్తూ జారీ చేసిన టెండర్లను రద్దు చేయాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేయకుండా ప్రైవేట్ సంస్థలకు సముద్ర గనుల తవ్వకాల కేటాయింపులు చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. "కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ తీరాల్లో సముద్ర గనుల తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిన నిర్ణయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" మిగతాది 2లో...

## హెచ్‌సీయూ కు సంబంధం లేదు

అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం






## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

2లో.




## ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

- 2014 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారీ
- సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు
- ప్రస్తుతం పీఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా విధులు

## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

### ఎన్‌కౌంటర్‌లో మహిళా మావో రేణుక హతం


రాయ్‌పూర్, ప్రజావినికిడి, సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ. 25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ. 25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

## హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

### కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం - విద్యార్థుల పోరాటం అభినందనీయం -కేటీఆర్

హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు.






## మయన్మార్ కు భారత్ మరింతసాయం

- భారీ భూకంపాలతో అతలాకుతలం
- మరోసారి సాయం పంపిన భారత్
- 30 టన్నుల విపత్తు సాయం నౌకల్లో తరలింపు
- ఆపరేషన్ బ్రహ్మ కొనసాగుతోందన్న కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

### కాకినాడ పోర్టు వద్ద జెండా ఊపిన ఉత్తమ్

కాకినాడ, **మార్చి 31ప్రజావినికిడి,**

కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యంవెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ ప్రక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.. గత ప్రభుత్వాలు ఇటు-వంటి ప్రయత్నాలు చేయలేదు.. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు పై చర్చిస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు ..



# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

## గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం -సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్, మార్చి 31 ప్రజావినికిడి,** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ-డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది.



హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ఎ÷-లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరపున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పొడిగింపు

## 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన - అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మార్చి 31 ప్రజావినికిడి,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ- సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని మండలపరిషత్, పురపాలక కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు అక్కడికక్కడే దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు- చేయాలని జిల్లాల కలెక్టర్లను భట్టి ఆదేశించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఐటి,పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఎంపి-కై-న లబ్ధిదారులకు పరిశ్రమల శాఖ అవగాహన కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రతి మండల కార్యాలయంలోనూ, పురపాలక కార్యాలయంలోనూ దరఖాస్తులను అందుబాటు-లో ఉంచాలని అన్నారు. ఈ దరఖాస్తుల పరిశీలనకు మండలస్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి బ్యాంకర్లతో త్వరలో సమావేశం నిర్వహించి పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, ఎస్ సి డెవలప్ మెంట్ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

## కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
## - విద్యార్థుల పోరాటం అభినందనీయం -కేటీఆర్



**హైదరాబాద్,మార్చి 31 ప్రజావినికిడి,** హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరపున పార్టీ తరపున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్‌మార్చి 31 ప్రజావినికిడి,**
కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని ఆయన వ్యాఖ్యానించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

# హెచ్‌సీయూ కు సంబంధం లేదు

## అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి
## తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్,మార్చి 31 ప్రజావినికిడి,** హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు- సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

# బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక బృందం ఏర్పాటు

## ఆదేశాలు జారీ చేసిన డీజీపీ జితేందర్

**హైదరాబాద్,మార్చి 31 ప్రజావినికిడి,** కొంతకాలంగా బెట్టింగ్‌యాప్స్ వల్ల ఎంతోమంది అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేస్తున్న పలువురు సినీ యాక్టర్లకు నోటీసులు పంపి కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈమేరకు డీజీపీ జితేందర్ ఆదేశాలు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీ పర్యవేక్షణలో సిట్ దర్యాప్తు చేపట్టనుంది. ఇందులో ఐజీ ఎం.రమేష్‌తోపాటు ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, శంకర్‌లను సభ్యులుగా నియమించారు. 90 రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని ఆదేశించారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌పై ఇప్పటికే రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పంజాగుట్టతోపాటు సైబరాబాద్ మియాపూర్‌లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. టాలీవుడ్, బాలీవుడ్ నటులతోపాటు యూట్యూబర్స్, టీవీ యాంకర్లు 25 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కూడా సిట్‌కు బదిలీ చేశారు.



# ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దుచేయండి

(మొదటి పేజి తరువాయి)

అని ప్రధాన మంత్రికి రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.పర్యావరణ ప్రభావాలను అంచనా వేయకుండా సముద్ర గనుల తవ్వకాల టెండర్లను జారీ చేసిన విధానానికి వ్యతిరేకంగా తీర ప్రాంత ప్రజలు నిరసన తెలుపుతున్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల తమ జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని లక్షలాది మంది మత్స్యకారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరించారు.2023లో సవరించిన ఆఫ్ షోర్ ఏరియాస్ మినరల్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) చట్టంపై తీవ్ర అభ్యంతరాలు ఎదుర్కొన్నాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు, పగడపు దిబ్బలకు నష్టం మరియు చేపల నిల్వలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ప్రభావాలు కలుగుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు.

# ప్రధాని మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా నిధి తివారీ

**మార్చి 31 ప్రజావినికిడి,**
ప్రధాని నరేంద్ర మోదీకి ప్రైవేట్ కార్యదర్శిగా ఇండియన్ ఫారెన్ సర్వీస్ (ఐఎఫ్‌ఎస్) అధికారి నిధి తివారీని నియమిస్తూ సిబ్బంది మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.
2014 బ్యాచ్ ఐఎఫ్‌ఎస్ అధికారి అయిన నిధి తివారీ ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. మార్చి 29న వెలువడిన ఉత్తర్వుల ప్రకారం, కో-టెర్మినస్ ప్రాతిపదికన ప్రైవేట్ కార్యదర్శిగా తివారీ నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదించింది.

# మయన్మార్ కు భారత్ మరింతసాయం

**మార్చి 31 ప్రజావినికిడి,**
భారీ భూకంపంతో అతలాకుతలమైన మయన్మార్‌కు అంతర్జాతీయ సహాయం అందించడంలో భారత్ ముందువరుసలో ఉంది. బాధిత దేశానికి యుద్ధ ప్రాతిపదికన సహాయ సామాగ్రి అందజేసేందుకు 'ఆపరేషన్ బ్రహ్మ' పేరిట భారత్ హుటాహుటిన రంగంలోకి దిగింది.
శుక్రవారం మయన్మార్‌లో భారీ భూకంపం సంభవించగా, శనివారం ప్రధాని మోదీ ఆదేశాల మేరకు భారీ సహాయాన్ని పంపించడం జరిగింది. ఆదివారం కూడా 30 టన్నుల విపత్తు సహాయాన్ని తరలించారు. వివిధ రకాల ఆహార వస్తువులతో పాటు వైద్య సామాగ్రిని యాంగోన్‌కు పంపించారు.భారత నావికాదళ నౌకలు ఐఎన్‌ఎస్ కర్మ్యాక్, ఎల్ సీ యూ 52 లలో 30 టన్నుల సాయాన్ని పంపినట్లు విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాధిత దేశానికి సహాయం అందించే ఈ కార్యక్రమానికి 'ఆపరేషన్ బ్రహ్మ'గా నామకరణం చేశారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): రానున్న వేసవి దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులను ఆదేశించారు. ఆదివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కొత్తూరు మున్సిపాలిటీలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.లీకేజీలు ఉన్నందున వచ్చే నీటిలో నీరు వృథా అవుతుందన్నారు. మున్సిపల్ అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి ఫిర్యాదులకు తావు లేకుండా జాగ్రత్తపడాలని సూచించారు.అలాగే ప్రతి వార్డు లో రిపేర్ అయిన విధి బల్బుల స్థానంలో విధి బల్బులు సకాలంలో అమర్చలని సూచించారు. మున్సిపాలిటీ లో 100 శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు.నాన్ ట్యాక్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నెల లోపల అసెస్మెంట్ కానీ కంపెనీల ట్యాక్స్ లను మదింపు చేసి పన్ను వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని కోరారు.

## అక్షయ్ సింగ్ కు స్వాగతం పలికిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):
ఆదివారం రోజు కొత్తపేటలో ఠాకూర్ అక్షయ్ సింగ్ అవు (రిద్ది మాత)తో బాలకృష్ణ గురు స్వామి ఆధ్వర్యంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని పాదయాత్ర చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాదయాత్ర పూర్తి చేసుకుని తిరిగి ఆదివారం రోజు కొత్తపేటకు రావడంతో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ వారికి ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు సుందర్ నారాయణ, ఠాకూర్ అశ్విన్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి,కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్,వీర రెడ్డి, శ్రవణ్ గౌడ్,శివనేత, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సందర్భంగా ప్రారంభమైన ఏపీ ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ఘనంగా ప్రారంభించిన చంద్రశేఖర్ రెడ్డి





ప్రజావినికిడి,(మహబూబ్ నగర్): ఆత్మకూరు మండలం,ఆరేపల్లి గ్రామంలో ఉగాది,పర్వదినాన్ని పురస్కరించుకొని సందర్భంగా ప్రారంభమైన 'ఎపిఎల్' క్రికెట్ టోర్నమెంట్ 'కి ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ,క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా,ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు.యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు,దృష్టి సారించాలని సూచించారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు,బహుమతులు అందజేశారు.తధానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి,ప్రస్తుత సర్పంచ్ యుగంధర్ రెడ్డి,ఎంపిటిసి కోటేష్ , ఏరియా ఎస్ ఐ, నాయకులు నాగన్న, సూరి,ఉప సర్పంచ్ తిరుపతన్న,దేవన్న, లక్ష్మణ్, శ్రీను మా ఊరి,ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హయత్ బక్షి మజీద్ వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**-ప్రజావినికిది,(ఎల్బీనగర్):**





రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్ లో పలువురు ముస్లిం సోదరులను వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,త్యాగాలకు భక్తికి పరమార్థం,పవిత్రతకు ప్రతీక,సేవా భావానికి, మత సామరస్యానికి చక్కటి నిర్వచనం "రంజాన్ "ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

**-ప్రజావినికిడి,,(రాజేంద్రనగర్)**

# అన్ని మతాలను గౌరవించాలి..

**ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి.. గూడూరు,మక్తగూడ గ్రామంలో ఈద్గా వద్ద ఘనంగా రంజాన్ ప్రార్థనలు..**

**ప్రార్థనల అనంతరం అలైబలైలతో పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** అన్ని మతాలను గౌరవించాలని కొత్తూరుమాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్నారు.కొత్తూరు మండలంలోని గూడూరు,మక్తగూడ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు.అన్ని మత గ్రంథాల సారాంశం,వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు.రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల




కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు .పేదలను ఆదుకోవడం,దాన ధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ వాజిత్ అలీ,సయ్యద్ హలీల్,సయ్యద్ ఖాదర్,సయ్యద్ హైమత్,సయ్యద్ అమీర్,సయ్యద్ ఫయోం,సయ్యద్ ఉమర్,సయ్యద్ హఫీజ్,సయ్యద్ అజ్మత్ అలీ, ఇమ్రాన్,హాలీం,అబ్దుల్ సలాం,మాజీ ఎంపిటి మోడీ దర్శన్,మాజీ సర్పంచ్ రవి నాయక్, చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగింపు?

**ఆశించిన స్థాయిలో కనిపించనిస్పందన గడువు - పొడిగింపు దిశగా సర్కార్ యోచన - 2,3 రోజుల్లో అధికారిక ఉత్తర్వులు**

**హైదరాబాద్:మార్చి 31 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో అ నధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కు ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రా యితీ గడువు సోమవారంతో ముగిసింది. అ యితే ప్లాట్ల యాజమానుల నుంచి ఆశించిన స్థాయి స్పందన రాకపోవడంతో ఎల్ఆర్ఎస్ గడువును పొడిగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీనిపై రెండు మూడు రోజు ల్లో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశముంది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)లో భాగంగా సర్కారు 25 శాతం రాయితీతో కూడిన
వన్టైమ్ సెటిల్మెంట్(ఒటిఎస్) ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ వద్ద ఉన్న దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం మొత్తం 20,00,493 మందికి ఫీజు చెల్లించాలంటూ డిమాండు నోటీసును జారీ చేసింది. అంటే వీరంతా రాయితీ పోను మిగతా ఫీజును చెల్లించి తమ స్థలాలు క్రమబద్ధీకరణ



చేసుకోవచ్చు. అయితే శనివారం సాయంత్రం వరకు దాదాపు 4 లక్షల మంది మాత్రమే ఫీజును చెల్లించారు. చివరి రోజైన సోమవారం మరో లక్ష మంది వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లు సమాచారం. అయినప్పటికీ ఇంకా 15 లక్షల దరఖాస్తులు మిగిలిపోతాయి.
వాస్తవానికి మార్చి మొదటి వారంలోనే ఒటిఎస్ను(వన్టైమ్ సెటిల్మెంట్) అందుబాటులోకి తెచ్చినప్పటికీ మొదట్లో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లింపునకు పలు ఆటంకాలు ఎదురుకావడం, ఒక్కోసారి పోర్టల్ ఓపెన్ కాకపోవడంతో పాటు ఫీజు చెల్లింపులో కూడా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. తరువాత అధికారులు క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరించారు. గత 7 రోజులుగా అంతా సాఫీగా సాగుతోంది. అందుకే ఇప్పటి వరకు పూర్తయిన ఫీజు చెల్లింపుల్లో సగం గత వారం రోజుల్లోనే జరిగాయి. ఆదివారం ఉగాది పర్వదినం కాగా సోమవారం రంజాన్ పర్వదినం. అయితే సెలవు రోజులైనప్పటికీ ఫీజు చెల్లించవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, పండగ రోజుల్లో డబ్బులు సర్దుబాటు చేసుకోవడం కష్టమని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మరో నెల రోజులైనా ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పొడిగించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

# జూన్‌లో పంచాయతీ ఎన్నికలు?

**హైదరాబాద్:మార్చి 31 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు జూన్ లేదా జులైలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లు లు ఆమోదం పొందాయి. ఈ నేపథ్యంలో రెండు నెలల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేం ద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వ భావిస్తోం ది. బిసి రిజర్వేషన్లపై కేంద్రం సానుకూలంగా స్పందించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చిన ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పంచాయతీల పాలకమండళ్ల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది.దీని ఫలితంగా పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకుండా పోయే పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏడాది ఫిబ్రవరిలో పంచాయతీల సర్పంచ్‌ల పదవీకాలం ముగియ గా.. అప్పటినుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. 'పంచాయతీల్లో పాలకమండళ్లు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని మార్గదర్శకాలు చెబుతున్నాయి. దీంతో ఏడాదిగా కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. ఈ నిధులను కోల్పోవాల్సి వస్తుందన్న




కారణంతోనే రాష్ట్ర ప్రభుత్వం మార్చి 10వతేదీ నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భావించింది. కానీ, రాష్ట్రంలో మారిన రాజకీయ, సామాజిక పరిస్థితులతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. అయితే బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందిన నేపథ్యంలో పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే యత్నాలను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేయనున్నది. ఏప్రిల్, మే నెలల్లో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిసింది. బిసి రిజర్వేషన్లపై అంశంపై కేంద్రం నుంచి సానుకూలంగా స్పందన వస్తే బిల్లు ఆమోదం పొందే వరకు వేచిచూడాలని, లేనిపక్షంలో జూన్ లేదా జులై నెలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చిన ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేలా సిద్ధమైన అధికార యంత్రాంగంరాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు ఎప్పుడైనా నిర్వహించేలా అధికార యంత్రాంగం ఇప్పటికే సిద్ధమై ఉన్నది. ఇప్పటికే ఓటర్ల జాబితాను గ్రామాలు, వార్డుల వారీగా సిద్ధం చేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు కూడా పూర్తి చేశారు. అయితే ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండేలా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఒకపక్క అధికార యంత్రాంగం స్థానిక సమరానికి సన్నద్ధమవుతుండగా, మరోవైపు పార్టీలు సైతం వ్యూహాలను పదునుపెడుతున్నాయి. రాబోయే పంచాయతీ ఎన్నికలకు గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఆయా రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలవారీగా పార్టీ పరిస్థితులను సమీక్షించి అన్ని జిల్లాల్లో పూర్తి స్థాయి పట్టు సాధించేందుకు వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ఆయా పార్టీల వ్యవహారాలలో ఇప్పటివరకు కొనసాగుతున్న విధానాలను సమీక్షించుకుని అవసరమైన అంశాలలో కొన్ని మార్పులు చేయనున్నట్లు తెలిసింది.

# తెలంగాణ బీసీ,ఎస్సీ, ఎస్టీల రాజ్య సాధన కోసమే జేఏసీ..

**డాక్టర్ విశారదన్ మహరాజ్**

ప్రజావినికిడి, (ముషిరాబాద్) :
తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య సాధన కోసమే జేఏసీ అవసరమని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ సమన్వయకర్త డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల హక్కులు అంతిమంగా రాజ్యాధికారం కోసం ఈ నూతన జేఏసీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవి, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలి, జస్టిస్ ఈశ్వరయ్య,ఏపీ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ నేషనల్ బీసీ కమిషన్ చైర్మన్ చేతుల మీదుగా ఈ నూతన జేఏసీ ఆవిర్భవం ఘనంగా జరిగింది. ఈ జేఏసీ ఒక తెలంగాణ రాజ్య సాధన దీపంగా వెలిగిద్దామని దీనిని ఆరకుండా చేతులు అడ్డం పెట్టుకుని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసి తో కాపాడుకుందామని ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ రామయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిందే నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో అని అన్నారు.



తెలంగాణలో బీసీ ఎస్సీ ఎస్టీలకు భూమి లేనప్పుడు ఆ నీళ్లు ఎవరి పొలంలో పారాలి? పన్నులు కట్టేది బీసీ ఎస్సీ ఎస్టీలు కానీ ఆ పనుల ద్వారా వచ్చిన సొమ్మును మాత్రం అగ్రవర్ణాలు దోచుకుంటున్నారు. మరీ ఇందులో మన బీసీ,ఎస్సీ, ఎస్టీ వాటా ఎంత ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని స్థాపించడానికి ఆనాడు అన్ని పార్టీలు అన్ని సంఘాలు ఒక్కటిగా చేయడానికి తెలంగాణ రాష్ట్ర జేఏసీని స్థాపించినప్పుడు అదే తెలంగాణలో మన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యం స్థాపించడానికి కూడా తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ అవసరం ఉందని భావించి ఈ వేదికని ప్రారంభించాలి అని జేఏసీ సమన్వయకర్త సభ అధ్యక్షులు డాక్టర్ విశారదన్ అన్నారు. తెలంగాణలో 93 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీల హక్కులు అంతిమంగా రాజ్యాధికారం కోసం ఈ నూతన జేఏసీ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో దాసోజు లలిత,అశోక్ సార్, రాంబాబు నాయక్, తెలంగాణ విఠల్55 ప్రొఫెసర్ లు, బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవేందర్ రెడ్డి దశదిన కార్యక్రమములో పాల్గొన్ని శ్రేద్ధాంజలి ఘటించిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.. మహేందర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రెడ్డి సంఘము షాద్నగర్ నియోజకవర్గ కార్యదర్శి శ్రీ గుర్రం రవీందర్ రెడ్డి సోదరుడు గుర్రము దేవేందర్ రెడ్డి రిటైయిడ్ టీచర్ దశదిన కార్యక్రమము హిడెన్ ప్లాజా లో నిర్వహించారు. కార్యక్రమములో పాల్గొన్ని శ్రేద్ధాంజలి ఘటించిన బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,చెంది మహేందర్ రెడ్డి,వంశీ కృష్ణ,రవీందర్ రెడ్డి లెక్చరర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఎస్టిపిపి ఉద్యోగికి సన్మానం

ప్రజావినికిడి,(మంచిర్యాల): మార్చి31,
సింగరేణిలో 41 సంవత్సరాల 7 నెలలు వివిధ ఏరియాలలో, వివిధ హోదాలలో విధులు నిర్వర్తించి, సూపరింటెండెంట్ ఇంజనీర్ (సివిల్)గా ఎస్టిపిపిలో అంకిత భావంతో విధులు నిర్వర్తించి, సోమవారం రోజున పదవీ విరమణ పొందుతున్న టి. శ్రీనివాసు ని అధికారులు, ఉద్యోగులు ఎస్.టి.పి.పి లోని పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఇంచార్జ్ ఈడి (హెడ్ ఆఫ్ ది ప్లాంట్) కే. శ్రీనివాసులు,టి. శ్రీనివాసు తో పనిచేసిన అనుభవాలను , సంస్థకి చేసిన సేవలను కొనియాడారు. ఈడి మాట్లాడుతూ, శ్రీనివాసు 1983 లో ఓవర్సీర్ గా ఉద్యోగం పొంది,




అంచెలంచెలుగా ఎదుగుతూ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా ఉన్నత స్థాయికి చేరుకున్నరన్నారు. సింగరేణిలో పనిచేసిన ప్రతి చోట చాలా నిబద్దతతో, అంకితభావంతో పనిచేశారన్నారు. ఎస్టిపిపి లో ముఖ్యంగా సిఎస్ఆర్ పనులను పర్యవేక్షిస్తూ,ఎంతో బాధ్యతయుతంగా నిర్వర్తించారన్నారు. ఎస్టిపిపి లో రామాలయం నిర్మాణ సమయంలో టి శ్రీనివాస్ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. శ్రీనివాస్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ,సంతోషాలతో ఉండాలని కోరారు.
ఈ కార్యక్రమంలో చీఫ్(ఓ%&%ఎం) జే.ఎన్. సింగ్ సింగ్, ఎఐటియుసి అసిస్టెంట్ పిట్ సెక్రటరీ జోగు పర్శయ్య ,సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్ , ఎ.జీ.ఎం (సివిల్) ప్రసాద్,ఏజిఎం (ఫైనాన్స్) మురళీధర్, ఎ.జీ.ఎం(ఈ అండ్ ఎం) మదన్ మోహన్ , డీజీఎం(పర్సనల్) అజ్మీరా తుకారాం ఇతర అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## గోశాలకు పశు దాణా(కుట్టి) వితరణ..

**షాద్ నగర్ పట్టణానికి చెందిన మార్వాడి పవన్ సెట్.రూ.80000, వేల దాణా అందజేత..**



ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణలోని శ్రీకృష్ణ గోశాలకు సోమవారం దాతలు పశు దాణా(కుట్టి) వితరణ చేశారు.షాద్ నగర్ పట్టణానికి చెందిన మార్వాడి పవన్ సేటు రూ.80000 వేల రూపాయలు విలువగల దానాను సోమవారం గోవులకు అందజేశారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఆంజనేయస్వామి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

## రంగంపల్లి బస్టాప్ లో కుర్చీల ఏర్పాటు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):ప్రయాణికుల సౌకర్యార్థం రంగం పల్లి గేట్ బస్టాండ్ ఆవరణలో కుర్చీలను ఏర్పాటు చేసిన బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ..ఫరూఖ్ నగర్ మండలం రంగంపల్లి గేటు బస్ స్టాప్ దగ్గర ప్రయాణికులు కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్న సందర్భంలో భారతీయ జనతా పార్టీ యువ నాయకులు వంశీ కృష్ణ సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయడం జరింది ఈ సందర్భంగా గ్రామా యువకులు బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరిని సమానంగా గౌరవించే ఇస్లాం ధర్మం.

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..**

**షాద్ నగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..**

**బీఆర్ఎస్ సీనియర్ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్..**

ప్రజవినికిడి,(షాద్ నగర్):
ఇస్లాం మతంలో అందరినీ సమానంగా గౌరవిస్థారని,ధర్మాన్ని కాపాడుతూ పేదలను ఆదుకునేందుకు ముందుంటారని పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఫరూక్ నగర్ ఈద్గా వద్ద జరిగిన ఈద్-ఉల్-ఫితర్ సామూహిక ప్రార్థనలకు బిఆర్ఎస్ పార్టీ తరఫున సీనియర్ నేత కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ శ్రేణులతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం మైనార్టీ నాయకులకు ప్రజలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,గత నెల రోజులుగా కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి అల్లాను అనేక ప్రార్ధనల ద్వారా ప్రసన్నం చేసుకుంటారని చంద్ర దర్శనంతో ఈద్ జరుపుకుంటారని తెలిపారు.పవిత్ర మాసాన్ని



ఆచరించి ఎందరికో దానధర్మాలు చేస్తూ ముస్లిం ధర్మం ప్రకారం నడుచుకుంటారని తెలిపారు.సర్వ మతాల సారాంశం ఒక్కటేనని ఈ పండగ తెలియజేస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి నటరాజన్ సుధీర్ పెల్లి శేఖర్ జూపల్లి శంకర్ చింటూ ప్రతాప్ రెడ్డి పర్వీజ్ అడ్డు అజాజ్ గౌస్ జానీ బచ్చలి నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా చిన్ననాటి మిత్రుడు అబ్దుల్ ముబిన్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మిత్రబృందం..



ప్రజావినికిడి, (శంషాబాద్): ఆదివారం రోజు శంషాబాద్ మండలంలోని నర్ఖూడ గ్రామానికి చెందిన అబ్దుల్ ముబీన్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి మిత్రులు పవిత్ర రంజాన్ సందర్భంగా అబ్దుల్ మొబిల్ ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో నీరటి కుమార్,ప్రభాకర్, క్రాంతి కుమార్,రాజు, చిన్న కుమార్,కృష్ణ, మహేష్,రమేష్, రాజేష్,భాస్కర్,రాజు, నర్సింగరావు,సురేష్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

**42 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్షంగా ఆందోళన పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఎలు నేడు ఢిల్లీకి వెళ్లనున్న రాష్ట్ర మంత్రులు సంఘీభావం తెలపనున్న రాహుల్ గాంధీ సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి పాల్గొనే అవకాశం**

**హైదరాబాద్:**మార్చి 31 ప్రజావినికిడి,
రాష్ట్ర శాసనసభ ఆమోదించిన వెనుకబడిన



తరగతులకు 42 శా తం రిజర్వేషన్ల పెంపుదల కేంద్రంపై ఒత్తిడి పెం చేందుకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం ఢిల్లీకి వెళ్తున్నారు. ఏప్రిల్ రెండో తేదీ బు ధవారం నాడు ఢిల్లీలో జరుగనున్న బిసి సంఘా ల మహాధర్నాకు మంత్రులు సంఘీభావం ప్రకటించనున్నారు. బిసి సంఘాల మహాధర్నాకు ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమా ర్క, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రు లు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఇతర మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్య తదితరులు పాల్గొ నే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ నగరం



- బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది: మంత్రి లోకేశ్
- 10 నెలల్లోనే రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి
- తాజ్-వరుణ్ బే శాండ్స్ హెూటల్ కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

**మార్చి 31 ప్రజావినికిడి,**
విశాఖ బీచ్ రోడ్డులో తాజ్-వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేశ్, తన తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్-వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లూలూ వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి" అని మంత్రి లోకేశ్ అన్నారు.

**విశాఖలో ఐటీ ద్వారా 5లక్షల ఉద్యోగాలు...**
అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబు నాయుడు గారిని 53 రోజులు జైలులో నిర్బంధించినప్పుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతో పాటు విశాఖ ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. మా అధినేత చంద్రబాబు రామతీర్థం వెళుతుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు.
ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటీ హబ్ గా అభివృద్ధి చేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేశ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5 ఏళ్లలో 50 వేల హెూటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తి కాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

**విశాఖను ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం...**
విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో రూ. 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హెూటల్, గ్రేడ్-ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్-1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది.
ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హెూటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్త తరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

**స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం...**
ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్టీపీసీ, ఎల్‌జీ, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు రూ. 8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది.

# అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

## తులం దర లక్షకు చేరుకుంటుందని అంచనా



న్యూఢిల్లీ, **మార్చి 31 ప్రజావినికిడి,**
బంగారం ధరలు అంతకంతకే పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రి-టైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టు-బడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.

-----------

# ఎపిలో 51 కరువు మండలాల ప్రకటన

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



అమరావతి, **మార్చి 31 ప్రజావినికిడి,** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం కరువు మండలాలపై దృష్టి సారించింది. ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. ఇందులో భాగంగానే కరువు మండలాలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ- నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు-, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

# రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయి

**చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి**

**పీ4 పేరుతో అందరినీ ఏప్రిల్ ఫూల్ చేశారని వ్యాఖ్య**

**రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కుటుంబాలే బంగారు కుటుంబాలని విమర్శ**

అమరావతి, **మార్చి 31 ప్రజావినికిడి,**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి విమర్శలు గుప్పించారు. సంపద సృష్టిస్తామని చంద్రబాబు చెప్పారని... ఈ తొమ్మిది నెలల పాలనలో ఎంత సంపద సృష్టించారో చెప్పాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలోని పథకాలకు కూడా పాతర వేశారని మండిపడ్డారు. పీ4 పేరుతో రాష్ట్ర ప్రజలందరినీ చంద్రబాబు ఏప్రిల్ ఫూల్ చేశారని చెప్పారు. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని విమర్శించారు. మెడికల్ సీట్లను డబ్బున్నోళ్లకు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైద్య కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు, పోర్టులను ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో 58 కార్పొరేషన్లను ప్రైవేటు పరం చేసిన ఘనత చంద్రబాబుదని చెప్పారు. పీ4 పేరుతో డబ్బులు ఉన్నవాళ్లని, బడా బాబుల్ని వేదికపై కూర్చోబెడుతున్నారని అన్నారు. గతంలో జన్మభూమి, శ్రమదానం అని ప్రచారం చేసుకున్న చంద్రబాబు... ఇప్పుడు పీ4 పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో రెండే రెండు బంగారు కుటుంబాలు ఉన్నాయని... ఒకటి చంద్రబాబుది, మరొకటి పవన్ కల్యాణ్ దని అంబటి దుయ్యబట్టారు. పుట్టినప్పటి నుంచి చంద్రబాబు చేసినవన్నీ తప్పులేనని అన్నారు. ఎన్టీఆర్ దగ్గర పని చేసి... ఆయన పని పూర్తి చేశారని విమర్శించారు. లోకేశ్ లాంటి అసమర్థుడిని ప్రజలపై రుద్దాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకేశ్ డబ్బులు వసూలు చేసి పవన్ కు ప్యాకేజ్ ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని... ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరపడిందని చెప్పారు.

# ఇదేనా సనాతన ధర్మం?...

## దేవుడు అన్నీ గమనిస్తున్నాడు: రోజా



అమరావతి, **మార్చి 31 ప్రజావినికిడి,**
కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా మరోసారి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు... చివరికి ఆ దేవదేవుడికి కూడా నిద్ర లేకుండా పోతోందని పేర్కొన్నారు.
జగనన్న పాలనలో తిరుమలలో రోజుకు లక్ష మందికి పైగా భక్తులకు దర్శన భాగ్యం ఉండేదని, కానీ ఇప్పుడు స్వామికి నిద్ర లేకుండా చేస్తూ, భక్తుల సంఖ్యను తగ్గిస్తున్నారని విమర్శించారు. దర్శనాల సంఖ్యను 60 వేల వరకు పరిమితం చేస్తూ... రోజుకు 7 వేల నుంచి 10 వేల బ్రేక్ దర్శనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారంటూ టీటీడీని తప్పుబట్టారు. దీంతో సామాన్య భక్తులకు స్వామి దర్శనం మరింత దూరమవుతోందని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. సిఫారసు లేఖలకు ప్రాధాన్యత ఇచ్చి, డబ్బు ఉన్న వారికే దర్శన అవకాశం కల్పిస్తున్నారని... ఇదేనా కూటమి, పవన్ కల్యాణ్, బీజేపీ సనాతన ధర్మం? ఇదేనా చంద్రబాబు గారి నమూనా ప్రక్షాళన? అంటూ మండిపడ్డారు. భగవంతుడు అన్నీ గమనిస్తున్నాడు అంటూ రోజా ట్వీట్ చేశారు. 'ఏడుకొండల స్వామికి కునుకు కరవు' అంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని కూడా రోజా పంచుకున్నారు.

# ఘనంగా మధు ఎంటర్ప్రైజెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రష్ యాదవ్..**

**పోగుల నరసింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలు..**




ప్రజావినికిడి,(మేడ్చల్): మేడిపల్లి మార్చి 30,
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పివన్టి కాలనీలో మధు ఎంటర్ప్రైజెస్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట వజ్ర ష్ యాదవ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి,సీస వెంకటేష్ గౌడ్,సీస వెంకటేష్ గౌడ్,చీరాల నరసింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూలకాండ్ల జంగారెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి జగ్గారెడ్డి, మేకల శ్రీనివాస్ గౌడ్, ఆసర్ల బీరప్ప,నంగూరి నాగరాజు, గుండు శ్రీహరి,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొని మధు ఎంటర్ప్రైజెస్ దినదిన అభివృద్ధి చెంది వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించాలని కోరుకుంటూ యజమాని నల్ల మాస మధుసూదన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్: ఆ 3 గంటలు ?

అమరావతి, **మార్చి 31 ప్రజావినికిడి,**
: రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ మరణంపై పలు అనుమానాలు.. సందేహాలు వ్యక్తం కావటం తెలిసిందే. హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో విజయవాడలో మూడు గంటల పాటు ఉండటం.. ఎక్కడ ఉన్నారన్న విషయంపై స్పష్టత లోపించటం తెలిసిందే. హైదరాబాద్ లో మార్చి 24న బైక్ మీద బయలుదేరిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ విజయవాడ మీదుగా రాజమహేంద్రవరం వెళ్లారు. అనంతరం ఆయన మరణించటం తెలిసిందే. ఈ మరణంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి తోడు ఆయన బైక్ దెబ్బ తిని ఉండటం.. కొన్ని గాయాలతో ఉండటం లాంటివి మరిన్ని సందేహాలకు గురయ్యేలా చేశాయి. దీంతో అసలేం జరిగింది? ప్రవీణ్ మరణానికి కారణం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు వెతికే ప్రయత్నం చేస్తున్నారు ఏపీ పోలీసులు. అయితే.. విజయవాడకు చేరుకున్న ప్రవీణ్ కుమార్ దాదాపు మూడు గంటల పాటు ఎక్కడ ఉన్నారు? ఏం చేశారు? రాజమహేంద్రవరం వెళ్లటానికి ముందు జరిగిన పరిణామాల మీదనే ఫోకస్ చేశారు. ఈ క్రమంలో వందలాది సీసీ కెమేరాల్ని జల్లెడ వేశారు. ఈ క్రమంలో పలు కీలక అంశాల్ని పోలీసులు గుర్తించారు. తన



టూవీలర్ ను విజయవాడలోని రామవరప్పాడు రింగ్ కు 50 మీటర్ల ముందుగా నేషనల్ హైవేపై ఆపి.. పక్కన కూర్చున్న విషయాన్ని గుర్తించారు. విజయవాడకు సాయంత్రం ఐదు గంటలకే చేరుకున్న ఆయన రాత్రి 8.45 గంటలకు ఎనికేపాడు దాటినట్లుగా సీసీ కెమెరాల్లో నమోదైంది. ఈ క్రమంలో మూడు గంటలు ఎక్కడ? అన్న అంశాన్ని లెక్క తేల్చారు. అంతేకాదు.. విజయవాడలోకి ఎంట్రీ ఇవ్వటానికి ముందే గొల్లపూడి వద్ద ఉన్న సీసీ కెమెరాల్లో నమోదైన ఫుటేజ్ ప్రకారం బుల్లెట్ బైక్ పాక్షికంగా దెబ్బ తిన్న విషయాన్ని గుర్తించారు. అంతేకాదు.. 24 సాయంత్రం 4.45 గంటలకు విజయవాడ శివారు గొల్లపూడిలో పెట్రోల్ బంకుకు చేరుకొని.. అక్కడ పెట్రోల్ పోయించుకొని ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించిన విషయాన్ని గుర్తించారు. మహిళా సీఈఓ దావా పెట్రోల్ పోయించుకున్న అనంతరం కనకదుర్గ పై వంతెన.. వారధి మీదుగా బెంజ్ సర్కిల్ చేరుకున్నట్లుగా గుర్తించారు. సాయంత్రం 5.20 గంటల వేళలో రామవరప్పాడు రింగ్ కు కొద్ది దూరంలో బైక్ ఆపి కూర్చున్న ఆయనకు.. స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు తాగునీరు ఇచ్చి.. పక్కనున్న పార్కులో కూర్చోబెట్టారు. తాను హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం వెళుతున్నానని ఎస్ఐకు ప్రవీణ్ చెప్పారు. అయితే.. బైక్ హెడ్ లైట్ దెబ్బ తిని ఉండటంతో అప్పటికే బైక్ ఎక్కడో ప్రమాదానికి గురైనట్లుగా పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఫోటోను తీసుకున్నారు. సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు అక్కడి పార్కులోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత ఎస్ఐ టీ తెప్పించి ఇచ్చారు. ఆ తర్వాత తన బైక్ మీద రామవరప్పాడు రింగ్ మీదుగా వెళ్లిపోయినట్లు గుర్తించారు. తాజాగా సేకరించిన సమాచారంతో విజయవాడలో మూడు గంటలు ఏం చేశారన్న మిస్టరీ వీడిపోయినట్లుగా చెప్పాలి.

## విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ పాన్ ఇండియా సినిమా



హిట్లు, ఫట్లతో సంబంధం లేకుండా దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమాలను అభిమానించే సినీ ప్రియులు ఎంతో మంది ఉన్నారు. ఆయన సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి విడుదలయ్యేంత వరకు అభిమానులు ఎదురు చూస్తుంటారు. 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు ఫ్లాప్ అయిన తర్వాత ఆయన సినిమాల గురించి ఎలాంటి అప్డేట్ రాలేదు. ఇప్పుడు ఆయన ఫ్యాన్స్ లో జోష్ నింపే అప్డేడ్ వచ్చింది. తమిళ స్టార్ విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా వస్తున్నాయి. ఆ వార్తలు నిజమయ్యాయి. దీనికి సంబంధించిన అఫీషియల్ అప్డేడ్ ఇప్పుడు వచ్చింది. విజయ్ సేతుపతితో సినిమాను తెరకెక్కిస్తున్నట్టు ప్రొడక్షన్ హౌస్ 'పూరి కనెక్ట్స్' ప్రకటించింది. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను నిర్మిస్తున్నట్టు తెలిపింది. రెగ్యులర్ షూటింగ్ జూన్ లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. త్వరలోనే మరిన్ని అప్డేట్స్ ఇస్తామని తెలిపింది. ఈ సినిమాకు సినీ నటి చార్మి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

### నవ్వులు పూయిస్తున్న యాంకర్ ప్రదీప్ మాచిరాజు
## 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' ట్రైలర్




యాంకర్ ప్రదీప్ మాచిరాజు '30 రోజుల్లో ప్రేమించడం ఎలా?' అనే సినిమాతో హీరోగా మారిన విషయం తెలిసిందే. ఈ మూవీ పర్వాలేదనిపించగా... ఇప్పుడు 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' అనే రెండో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా మేకర్స్ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తోంది.ట్రైలర్ చూస్తుంటే ఓ సివిల్ ఇంజనీర్ ఒక పల్లెటూరికి ఓ ప్రాజెక్టు పని మీద వెళతాడు. అక్కడ తాపీ పని వాళ్లతో, ఆ ఊరి వాళ్లతో ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు అనేది చూపించారు. అలాగే ఆ ఊర్లో ఒకే ఒక్క అమ్మాయి ఉండటం, ఆ అమ్మాయితో హీరోకి లవ్, పెళ్లి వంటి ఆసక్తికర కథనంతో సినిమా ఉండబోతుందని తెలుస్తుంది.జబర్దస్త్ కామెడీ షోతో పేరు తెచ్చుకున్న డైరెక్టర్స్ నితిన్, భరత్‌ల దర్శకత్వంలో, మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కింది. ప్రదీప్ సరసన దీపికా పిల్లి హీరోయిన్‌గా నటించారు. రధన్ సంగీతం అందించారు.

## పద్మభూషణ్ సరైన సమయంలో వచ్చిందనుకుంటున్నా



సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణకు భారత ప్రభుత్వం ఇటీవల పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం విదితమే. ఈ పురస్కారంపై బాలకృష్ణ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.ఆదిత్య 369 చిత్రం ఏప్రిల్ 4న పునః విడుదల కానున్న సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ ప్రసంగించారు. చిత్ర పరిశ్రమలో నటుడిగా, రాజకీయాల్లో శాసనసభ్యుడిగా, ఓటీటీ వేదికగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్న బాలకృష్ణ అనేక విషయాలను ఈ సందర్భంగా వివరించారు. పద్మభూషణ్ పురస్కారం ఆలస్యంగా వచ్చిందని చాలామంది అంటున్నారని, కానీ సరైన సమయానికే వచ్చిందని పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సినిమాలు చేస్తున్నానని ఆయన అన్నారు. ఆదిత్య 369 లాంటి సినిమాను రూపొందించాలని చాలామంది ప్రయత్నించారని, కొన్ని ప్రారంభించకుండానే ఆగిపోయాయని తెలిపారు. మరికొన్ని ఈ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయాయని చెప్పారు. తెలుగు ప్రేక్షకులు ఎల్లప్పుడూ కొత్తదనాన్ని కోరుకుంటారని, అందుకే ఆదిత్య 369 లాంటి చిత్రాన్ని అందించగలిగామని పేర్కొన్నారు.

## దేవాలయాలకు వెళ్లినప్పుడు సంప్రదాయ దుస్తులు ధరించాలి




దేశ వ్యాప్తంగా హిందూ దేవాలయాల్లో కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆలయాల్లో సంప్రదాయ వస్త్రధారణ ఆవశ్యకతపై సినీ నటి రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫ్యాషన్ పై ఎంతో దృష్టి పెట్టే రకుల్... ఆధ్యాత్మిక ప్రదేశాలలో ఉన్నప్పుడు సరైన వస్త్రాలను ధరించాలని చెప్పింది. ల్యాక్మే ఫ్యాషన్ వీక్ లో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. పబ్లిక్ ఫిగర్ గా మనం ఏది చేసినా బాధ్యతాయుతంగా చేయాలనేది తన అభిప్రాయమని రకుల్ తెలిపింది. ఫ్యాషన్ విషయానికి వస్తే సందర్భాన్ని బట్టి మన డ్రెస్సింగ్ ఉండాలని చెప్పింది. దేవాలయానికి వెళితే దానికి తగ్గట్టుగా సాంప్రదాయ వస్త్రధారణ ఉండాలని తెలిపింది. జిమ్ కు వెళ్లినప్పుడు వర్కౌట్లకు వీలుగా డ్రెస్సింగ్ వేసుకోవాలని, డిన్నర్ కు వెళ్లినప్పుడు ఆ సందర్భానికి తగ్గట్టుగా డ్రెస్ వేసుకోవాలని సూచించింది. సందర్భానికి అనుగుణంగా పరిధికి లోబడి వస్త్రధారణ ఉండాలని చెప్పింది. ముంబైలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయంలో వస్త్రధారణకు సంబంధించి ఈ జనవరిలో డ్రెస్ కోడ్ ను అమల్లోకి తెచ్చారు. పొట్టి దుస్తులు, మన శరీరాకృతి కనిపింటే వస్త్రాలను నిషేధించారు. భారతీయ సంప్రదాయ వస్త్రాలను మాత్రమే ధరించి ఆలయానికి రావాలని ఆలయ ట్రస్ట్ తెలిపింది. దక్షిణాదిన ఇప్పటికే ఈ డ్రెస్ కోడ్ ను ఆలయాలు అమలు చేస్తున్నాయి.

## 'సర్దార్ 2' కార్తి నట విశ్వరూపం...



2022లో కార్తి హీరోగా పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో వచ్చిన స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీకి సీక్వెల్‌గా 'సర్దార్ 2' వస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'ప్రోలాగ్' పేరిట ఓ వీడియోను విడుదల చేశారు. ప్రముఖ నటుడు ఎస్‌జే సూర్యను ప్రతినాయకుడిగా పరిచయం చేస్తూ ఈ వీడియోను పంచుకున్నారు. ఇక ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. కార్తి సరసన హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, మాళవిక మోహనన్ నటిస్తున్నారు.

## హ్యాండ్ బ్యాగ్ ధర రూ. 3.20లక్షలు



అందానికి అందం ప్రతిభతో పూజా హెగ్డే దశాబ్దం పైగానే కెరీర్ బండిని సజావుగా సాగించింది. ఇటీవల కొన్ని అవకాశాలు చేజారుతున్నా కానీ, తిరిగి కంబ్యాక్ అవుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. పూజా నటించిన యాక్షన్ డ్రామా దేవా (షాహిద్) ఓటీటీలో స్ట్రీమింగుకి వచ్చింది. ఇంతలోనే ప్రచారంలో బిజీగా ఉన్న పూజా ఇదిగో ఇలా కొత్త లుక్కుతో నెటిజనులను కవ్వించింది. ఈసారి ఫ్లోరల్ బొటానిక్ ప్రింటెడ్ గౌనులో బుట్ట బొమ్మ ప్రత్యక్షమైంది. ఇది సమ్మర్ స్పెషల్ డ్రెస్. గింగ్‌హామ్ ప్రింట్ తో 1930ల నుండి జెంజ్ ఫ్యాషన్‌వాదుల్లో చర్చగా మారిన వింటేజ్ లుక్ ఇది, ఎ-లిస్టర్ పూజా హెగ్డే ఈ ఎంపిక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తాజాగా పూజా అందమైన మినీ డ్రెస్‌ను స్టైల్ చేసిన విధానం ఆకట్టుకుంటోంది. ఇక ఈ డ్రెస్ లో పూజా టోన్డ్ బాడీ అందంగా ఎలివేట్ అవుతోంది. ఇక ఈ మినీ డ్రెస్‌లో పూజా భంగిమలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. పూజా హెగ్డే తన తాజా పార్టీ లుక్ స్నాప్‌లను ఇన్‌స్టాలో అందంగా పోస్ట్ చేసింది. ఈ డ్రెస్‌లో అల్టిమేట్ ఐటీ-గర్ల్ వైబ్‌ను వైరల్ చేసింది. మినీ డ్రెస్ ని ఎలివేట్ చేస్తూ టాప్ యాంగిల్ షాట్‌లతో ఫోటోషూట్ ఆద్యంతం రక్తి కట్టించింది. పూజా పర్ఫెక్ట్ గింగమ్ మినీ డ్రెస్ తో రూ. 3,19,000 విలువైన ప్రాడా బ్యాగ్ ని ధరించి కనిపించింది. ఈ లుక్ కోసం పూజా హెగ్డే తెల్లటి సాక్స్ తో బ్లాక్ లోఫర్స్ ని ధరించింది. పూజా ప్రస్తుతం దళపతి విజయ్ సరసన జననాయగన్ చిత్రంలో నటిస్తోంది. రెట్రో, కాంచన 4 లాంటి చిత్రాల్లోను పూజా అవకాశాలు అందుకుంది. ఓ హిందీ చిత్రంలోను నటిస్తోంది.

## మాస్ సాంగ్ తో నందమూరి హీరో..!




ఇక ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా చుక్కల చీర అంటూ ఒక మాస్ సాంగ్ రిలీజ్ చేశారు. సినిమాకు అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తున్నాడు. మాస్ సినిమాకు సాంగ్ తో ఇంకాస్త మాస్ అప్పీల్ వచ్చేలా చేశారు. ఈ సాంగ్ లో కళ్యాణ్ రామ్ లుక్, డ్యాన్స్ ఫ్యాన్స్ కు మంచి కిక్ ఇచ్చేలా ఉన్నాయి. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి ఒక తల్లి కొడుకుల కథగా వస్తుంది.కళ్యాణ్ రామ్ తన ప్రతి సినిమాతో కొత్త అటెంప్ట్ చేస్తుంటాడు. ఫలితాలతో సంబంధం లేకుండా అతని ప్రయత్నాలు ఉంటాయి. అందులో భాగంగానే ఒక మంచి మాస్ యాక్షన్ కథ విత్ ఎమోషనల్ కంటెంట్ ఉన్న సినిమాగా అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో వస్తున్నాడు. సినిమా పట్ల కళ్యాణ్ రామ్ కు ఉన్న అంకితభావం ఏంటన్నది చాలా సందర్భాల్లో ప్రూవ్ అయ్యింది. అర్జున్ సన్నాఫ్ విజయంతి సినిమా విషయంలో కూడా కళ్యాణ్ రామ్ చాలా కమిటెడ్ గా పనిచేస్తున్నారని తెలుస్తుంది.ఈ సినిమాను అశోక క్రియేషన్స్, ఎన్ టీ ఆర్ ఆర్ట్స్ బ్యానర్ లో ముప్ప అశోక్ వర్ధన్, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఐతే ఈ సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా డిక్లేర్ చేయలేదు. కళ్యాణ్ రామ్ ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తుంది. సినిమా నుంచి ప్రమోషనల్ కంటెంట్ కూడా ఫ్యాన్స్ ను మెప్పిస్తుంది కాబట్టి అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో కళ్యాణ్ రామ్ సూపర్ హిట్ అందుకుంటాడేమో చూడాలి. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా కూడా కళ్యాణ్ రామ్ ప్రతి సినిమాకు చాలా కష్టపడుతుంటాడు. ఈ సినిమాలో కూడా యాక్షన్ పార్ట్ కోసం రిస్కీ సీన్స్ చేశారని తెలుస్తుంది. అంతేకాదు ఈ సినిమాలో ఆఫ్టర్ లాంగ్ టైం విజయశాంతి ఫైట్స్ కూడా ఫ్యాన్స్ కి సూపర్ కిక్ ఇస్తాయని అంటున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613